క్లుప్తంగా

ఎంఈఓగా బాధ్యతల స్వీకరణ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల విద్యాధికారి(ఎంఈఓ)గా మండల కేంద్రం లోని గెజిటెడ్ హెచ్ఎం కొనమంచిలి శ్రీనివాస్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్ల పేర్లు నమోదు చేయాలి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విభాగంలో ఆటో డ్రైవర్లుగా పని చేస్తున్నప్పటికీ మూడేళ్లుగా తమ పేర్లు ఔట్ సోర్సింగ్ కింద నమోదు చేసుకోవడం లేదని, వెంటనే నమోదు చేసుకునే విధంగా చూడాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ చైర్మన్ భార్గవ్‌కు ఆటో డ్రైవర్లు వినతి పత్రం అందజేశారు. గత మూడేళ్లుగా పారిశుద్ధ్య ఆటో డ్రైవర్లుగా పని చేయడం జరుగుతుందని,తమ పేర్లు ఔట్ సోర్సింగ్ కింద నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు మంచి పోషకాహారం తీసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని మిర్యాలగూడ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.సుశీల అన్నారు. శుక్రవారం బి.అన్నారం సెక్టార్ పరిధిలోని చింతపల్లిలో పౌష్టికాహారంపై ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరటి తోటలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మి, సరిత, అంగన్‌వాడీ టీచర్లు వజ్రమ్మ, అంజమ్మ, సుజాత, జ్యోతిలతో పాటు ఆశా వర్కర్లు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నాగార్జునసాగర్ : మున్సిపల్ కార్మికుల వెంటనే వేతనాలు పెంచాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం ఎదుట దర్నాచేస్తూ సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కె బషీర్ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు అమలు చేస్తానని నేడు కార్మికులను పూర్తిగా విస్మరించారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబర్ 8న మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర్వహించే 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నాగార్జున, రోశయ్య, ఆనంద్ పాల్, గోవింద్, భాస్కర్, పాల్గొన్నారు.

లక్ష్యాన్ని పూర్తిచేయాలి

మిర్యాలగూడ టౌన్ : బీజేపీ సభ్యత్వ నమోదు ఇచ్చిన లక్ష్యం మేరకు పూర్తిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అశోక్‌నగర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మంతరెడ్డి, సైదులు, వేణు, సరిత, శేఖర్ ఉన్నారు.

వీఆర్‌ఏలను విధుల్లోకి తీసుకోవాలి

త్రిపురారం : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన వీఆర్ ఏల సర్దుబాటులో మిగిలిన వీఆర్‌ఏలను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని పూర్వ గ్రామ రెవెన్యూ సహాయకుల సమితి సంఘం సభ్యులు కోరుతూ మిర్యాలగూడలో శుక్రవారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్‌కు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న చిన్న కారణాలను చూపుతూ వీఆర్‌ఏలను విధుల్లోకి తీసుకోకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, మానవీయకోణంలో జిల్లాలో మిగిలి ఉన్న వీఆర్ ఏలను సర్దుబాటు చేయాలని కోరారు.

ప్లకార్డులతో ఎస్జీటీల నిరసన

గుర్రంపోడు : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్జీటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం భోజన విరామ సమయంలో ప్లకార్డులను ప్రదర్శించి నిరసన తెలిపారు. జీఓనంబర్ 25 ప్రకారం ఉపాధ్యాయుల వర్క్ అడ్జెస్ట్‌మెంట్ ఉత్తర్వులు సవరించాలని కోరారు. ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీ సంఘాల నాయకులు వంశీకృష్ణ, తిరుమల్‌రావు, విద్యాసాగర్‌రెడ్డి, బి. వెంకట్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, రిజ్వాన్, యాదగిరి, వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, అలివేలు, పద్మ, విజయలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

హాలియా : విద్యార్థులు పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సీఐ జనార్దన్ గౌడ్, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ శ్లోక స్కూల్‌లో నిర్వహించిన ఇన్వెస్టర్ సెర్మని వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి శ్రీ శ్లోక పాఠశాల యాజమాన్యం చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించ డానికి ఎంతో దోహపడతాయన్నారు. శ్రీ శ్లోక స్కూల్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ సతీష్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్, స్కూల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీ జీవితమంతా పోరాటమే

మిర్యాలగూడ : తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం లక్ష్మణ్‌బాపూజీ 109వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.



మిర్యాలగూడ : లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



దేవరకొండ : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి హనుమాన్‌పేటలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధనావత్ చిట్టిబాబునాయక్, శ్రీనివాస్‌యాదవ్, ఐల వెంకన్న, రాములుగౌడ్, విష్ణు, ఈశ్వరచారి, మారం శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో..

తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ పోరాటయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్‌ఓ జ్ఞానేశ్వరీ, టీపీఓ సోమయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

హాలియా : పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం, మాదిగ ఉద్యోగుల సమాఖ్య కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రామదుర్గారెడ్డి బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, జిల్లా నాయకులు జవ్వాజి వెంకటేశ్వర్లు, కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, మేనేజర్ అబ్దుల్ రషీద్, ఆర్‌ఓడీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు కృష్ణ, రమేష్, రాము, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆదేపు శివ, గౌరవాధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్, కంభంపాటి లక్ష్మణ్, చనగాళ్ల యల్లయ్య, రిక్కల వెంకట్‌రెడ్డి, పేరూరి గోవింద్, లక్ష్మణ్ ఉన్నారు.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

దేవరకొండ : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పిలుపునిచ్చారు. లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు, నాయకులు ఆలంపల్లి నర్సింహ, సిరాజ్‌ఖాన్, జాన్‌యాదవ్, సురేష్‌గౌడ్, వెంకటేశ్వర్లు, వెంకటేష్‌గౌడ్, దేవేందర్, శిరందాసు కృష్ణయ్య, తదితరులున్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాకాంత్ శర్మ, డిప్యూటీ తహసిల్దార్ హర్షత్,ఆర్ఐ సునీత సిబ్బంది పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డానియల్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తహసీల్దార్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీను, రికార్డు అసిస్టెంట్ అనిల్, రాందాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రశాంత్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకోని నందికొండలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక బీసీగురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్, పైలాన్‌లో ఆయన విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు.

అడవిదేవులపల్లి : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది స్వామి, శ్రవణ్, గురువయ్య, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి



మిర్యాలగూడ : లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్



హాలియా : మున్సిపల్ కార్యాలయంలో..



హాలియా : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ టౌన్ : నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్



కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



నాగార్జునసాగర్ : గురుకుల పాఠశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



డిండి : ఎంపీడీఓ కార్యాలయంలో..

మాదిగ సంఘాల కూటమి మండల అధ్యక్షుడిగా శ్రీను

కొండమల్లేపల్లి : తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడిగా వస్కుల శ్రీను ఎన్నికయ్యారు. సంఘం జిల్లా ఇన్‌చార్జ్ పొట్లపాక మురళీకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు ఆదిరాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయనకు నియామక ఉత్తర్వులు అందజేశారు. అలాగే మండల ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కార్యదర్శులుగా కిరణ్, అజయ్‌లను ఎన్నుకున్నారు.

సాక్షి ఇండియా స్పెల్‌బీ కాంటెస్ట్‌కు పేర్లు నమోదు



పేర్లు నమోదు చేసుకున్న వర్డ్ అండ్ డీడ్ విద్యార్థులు

మిర్యాలగూడ : సాక్షి ఇండియా స్పెల్ బీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వర్డ్ అండ్ డీడ్ ప్రైమరీ స్కూల్‌కు చెందిన 24మంది విద్యార్థులు శుక్రవారం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. కేటగిరి -1కు చెందిన నలుగురు, కేటగిరి-2కు చెందిన 9మంది, కేటగిరి-3కు చెందిన 11మంది విద్యార్థులు తమ రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీ.కలీం తెలిపారు. పేర్లు నమోదు చేసుకున్న వారికి పరీక్ష మెటీరియల్స్‌ను అందజేశారు.

అధిక ధరకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

మిర్యాలగూడ : ఫర్టిలైజర్ దుకాణాదారులు రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఉమారాణి, జూని యర్ అసిస్టెంట్ శ్రీకాంత్, డీలర్ జనార్దన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇప్పించాలని వినతి

త్రిపురారం : తమ భూమి ఇతరుల పేరుపై అక్రమంగా పట్టా వచ్చిందని వెంటనే తొలగించి ప్రస్తుతం నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రాంనగర్ తండావాసులు ముకుమ్మడిగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంనగర్ తండా వాసులు విలేకరులతో మాట్లాడుతూ.. 1994వ సంవత్సరం నుంచి రాంనగర్‌లో నివాసం ఉంటున్నామని, 6ఎకరాల 12గుంటల భూమిని నాలుగు గుంటల చొప్పున అధికారులు కేటాయించినట్లు తెలిపారు. రెండు పార్కులు, పాఠశాలకు రోడ్డు కూడా ఉంది. ఇక్కడ నివాసం ఉంటు రేషన్ కార్డు కలిగి ఉండి, కరెంటు బిల్లు చెల్లిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పట్టాదారు పాస్ పుస్తకంలో 134,135 సర్వే నెంబర్‌లో ఉన్న 6ఎకరాల 12 గుంటల భూమి తిరుమలగిరి మండలం మేగ్యా తండాకు చెందిన వారికి తప్పుగా నమోదు అయ్యిందన్నారు. వారి వివరాలు తొలగించి తమకు పట్టాలు ఇవ్వాలని కోరారు.

రసాభాసగా మిర్యాలగూడ మున్సిపల్ సమావేశం

- ప్రధాన నాలాల పూడికతీతపై దద్దరిల్లిన కౌన్సిల్
- పలు అంశాలపై చైర్మన్‌ను నిలదీసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు



మాట్లాడుతున్న చైర్మన్ భార్గవ్



మున్సిపల్ చైర్మన్‌తో వాగ్వాదం చేస్తున్న కౌన్సిలర్లు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపల్ సాధారణ సమావేశం శుక్రవారం రసాబాసాగా కొనసాగింది. చైర్మన్ తిరునగర్ భార్గవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎజెండా చదవకుండానే మూడున్నరగంటల పాటు తీవ్రమైన చర్చ సాగింది. చైర్మన్, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం జరిగింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను చిన్నచూపు చూశారంటూ చైర్మన్ భార్గవ్‌ను నిలదీశారు. అదే విధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు బంగారుగడ్డ, హనుమాన్‌పేట మీదుగా వెళ్లే ప్రధాన నాలాలకు టెండర్లు వేశారా.. అని మున్సిపల్ డీఈ వెంకన్నను అడగడటంతో కొంత తడబడ్డాడు. చైర్మన్ జోక్యం చేసుకొని నాలా పూడీకతీత పనులను చేపట్టింది కొంత మంది ఎమ్మెల్యే సహకారం, మరి కొంత మంది కమిషనర్ సహకారం అంటున్నారు కదా మరి టెండర్లు వేశారా లేక వ్యక్తిగతంగా చేశారా అని డీఈని ప్రశ్నించాడు. చైర్మన్ ఎమ్మెల్యే పేరు ఎత్తగానే ఒక్కసారిగా కాంగ్రెస్ కౌన్సిలర్లు లేచి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ కనీసం వార్డుల్లో జరిగే పనులకు కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వడం లేదని మండి పడ్డారు. అదే సమయంలో సమస్యలు పరిష్కరించకుంటే కౌన్సిల్‌ను రద్దు చేయాలని అనడటంతో అందురు ఆమోదిస్తే రద్దు చేస్తానని చైర్మన్ పేర్కొనడం తీవ్ర చర్చకు దారితీసింది.

సమావేశం బహిష్కరించిన కౌన్సిలర్లు

ఎజెండాలో ఆటో డ్రైవర్లకు మున్సిపల్ జనరల్ ఫండ్స్‌ల నుంచి వేతనాలు చెల్లింపు, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలను చెల్లింపు, మంచినీటి, విద్యుత్ దీపాల సిబ్బందికి జనరల్ ఫండ్ నుంచి వేతనాల చెల్లింపులను ఆమోదిస్తున్నామని, మిగిలిన అంశాలు లోపభూయిష్టంగా ఉన్నాయంటూ కాంగ్రెస్ కౌన్సిలర్లు కింద కూర్చొని నిరసన వ్యక్తం చేసి బహిష్కరించారు. అదే విధంగా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ కౌన్సిలర్లలతో పాటు బీజేపీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి కూడా సమావేశాన్ని బహిష్కరించారు. ఇదిలా ఉంటే సమావేశానికి మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ తిరునగరు నాగలక్ష్మిలతో పాటు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ జావిద్‌లు నల్ల దుస్తులతో హాజరుకావడం చర్చానీయాంశంగా మారింది. ఈ సాధారణ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, డీఈ వెంకన్న, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గీతావాణి, ఐసీడీఎస్ సూర్‌వైజర్ రేఖ మమత, కౌన్సిలర్లు, టీఎంసీ బక్కయ్య, టీపీవో సోమయ్య, ఆర్‌ఓ జ్ఞానేశ్వరీలతో పాటు పలువురు అధికారులు ఉన్నారు.



కింద కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

బధిరులకు ప్రత్యేక కోర్సు ఏర్పాటుకు కృషి

మిర్యాలగూడ : వచ్చే విద్యాసంవత్సరంలో బధిరుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కోర్సు ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బధిర విద్యార్థులు తయారు చేసిన పలు హ్యాండ్‌క్రాఫ్ట్ స్టాల్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. యువతను ప్రోత్సహించేందుకు వారిలో మరింత నైపుణ్యం పెంచేందుకు గాను రూ.15కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కూడా త్వరలో మిర్యాలగూడలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హ్యాండ్ మేడ్ ప్లాస్టిక్ రహిత వస్తువుల తయారీని ప్రోత్సహించడంతో ప్లాస్టిక్‌ను పూర్తిగా నియంత్రించగలమన్నారు. విద్యార్థులకు హ్యాండ్‌క్రాఫ్ట్‌లో శిక్షణ ఇచ్చిన సందీపారెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. భవనం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పాల్గొన్నారు.



బధిరులు తయారు చేసిన హ్యాండ్‌క్రాఫ్ట్ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బాధిత కుటుంబానికి భూమి పట్టా అందజేత



బాధితులకు భూమి పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి : మండల పరిధిలోని పాలెం తండా గ్రామానికి చెందిన నేనావత్ సూర్య నాయక్ గతేడాది అన్నదమ్ముల భూ వివాదాల నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా అక్కడ తన కుమారుడిని లాకప్‌లో వేసి కొడుతున్నది చూసి ఆశ్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ అధికారులు స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి మూడెకరాల భూమి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ పట్టా పత్రాలను ఎమ్మెల్యే బాలునాయక్ అధికారులతో కలిసి బాధిత కుటంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ జెడ్పీటీసీ హరినాయక్, డీఎస్పీ గిరిబాబు, ఆర్డీఓ శ్రీరాములు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్

పెద్దఅడిశర్లపల్లి : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు దేశ భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ఎంఈఓలు తరి రాము, వెంకటయ్య, శ్రీనివాసులులు అన్నారు. శుక్రవారం ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలో ఎంఈఓగా పని చేసి బదిలీపై వెళ్లిన రామును, నూతనంగా పెద్దఅడిశర్లపల్లి ,గుడిపల్లి ఎంఈఓలుగా బాధ్యతలు స్వీకరించిన వెంకటయ్య, శ్రీనివాసులు సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జగదీశ్వర్‌రెడ్డి, నక్క శ్రీనివాస్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షకార్యదర్శులు మూనా, అనిల్‌కుమార్, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షకార్యదర్శులు జీవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, సీహెచ్ వెంకటయ్య, వై శ్రీనివాస్, పరమేష్, శ్రీనివాస్‌రావు, సుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, జగీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓ తరి రామును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గుర్రంపోడు ఎంఈఓగా యాదగిరి

గుర్రంపోడు : మండల విద్యాధికారిగా నోముల యాదగిరి శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తన బాధ్యతల నిర్వహణలో అందరూ సహకరించాలని కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రమేష్‌కుమార్, సీఆర్పీలు, మధ్యాహ్న బోజన కార్మిక సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం

త్రిపురారం : పేదల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. శుక్రవారం నిడమనూరు మండలంలోని బొక్కమంతలపాడులో కాంగ్రెస్ సీనియర్ నేత రంగాశాయి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి జానారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, డీసీసీ శంకర్ నాయక్, రంగసాయి రెడ్డి, నరేందర్ రెడ్డి, సత్యం, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివమారయ్య పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జానారెడ్డి

కుక్కల బెడదను నియంత్రించాలి

చింతపల్లి : మండల కేంద్రంలో కుక్కల బెడదని నియంత్రించాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీఓకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో కుక్కల బెడద విపరీతంగా పెరిగిందన్నారు. మూడు రోజుల క్రితం రెండేళ్ల చిన్నారిపై కుక్కలు దాడి చేయడంతో తలకు 18 కుట్లు వేయించినట్లు తెలిపారు. వీధి కుక్కలు గ్రామంలో స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆరోపించారు. గ్రామంలో కుక్కల బెడద నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో శేఖర్, వెంకటరమణ, సాయిప్రసాద్, జగదీష్, సోమరాజు ప్రదీప్, సాయికుమార్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

దేవరకొండ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, జిల్లా నెహ్రూ యువకేంద్రం అధికారి ప్రవీణ్‌సింగ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో స్పోర్ట్స్ అసోసియేషన్, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల అనేక రకాల ఇబ్బందులు తలెత్తుతాయని వారు పేర్కొన్నారు. . అనంతరం విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో కొండా నాయక్, శ్రీధర్ గౌడ్, తాళ్ల సురేష్, ఉమామహేష్, వలమల్ల ఆంజనేయులు, సతీష్‌గౌడ్ ,వెంకటేశ్వర్లు, జగన్ తదితరులు పాల్గొన్నారు.